


# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

January - 2012

సంవత్సర చందా రూ. 50/-

# సంక్షిప్త వార్తలు

2011డిశంబరు 14వ తేదీ బుధవారం తూర్పుగోదావరిజిల్లా కొమరగిరిపట్నం హైస్కూలుగ్రౌండ్‌లో ఏర్పాటు చేయబడిన గొప్ప బహిరంగసభలో జాషువాగూటం గారు గంభీరముగా దేవుని వాక్యమునుబోధించిరి.ఆ రాత్రి జరిగిన కూటమునకు పరిసరగ్రామములనుండి,అనేకమతశాఖల బోధకులు,తమసభ్యులుకూడా హాజరైరి. ఇంచుమించు రెండు వేలమంది సమావేశమైరి. అనేక స్థానిక సంఘములనుండి సహోదరులు కూడా హాజరైరి.

యేసుక్రీస్తు ఈ లోకములో ఉద్భవించెనుమాట తిరుగులేని సత్యమని,అనుదినము ఆయన ఈలోకమునకు వచ్చినట్లు సాక్ష్యమిచ్చుచున్నదని జాషువాగారు చెప్పిరి.అయితే యేసుప్రభువు ముఖ్యముగా తండ్రియైన దేవుని మానవులకునేరుగా బయలుపరచుటకు,పాపములు పరిహరించుటకు,అపవాదిక్రియలు లయపరచుటకు,తన రాజ్యమైన సంఘమును స్థాపించుటకు ఈలోకమునకు వచ్చెనని లేఖనములనుండి అనేక రుజువులను చూపిస్తు సోదరులు బోధించిరి.హాజరైన వారందరు దేవుని గొప్పసత్యమును విని ప్రభువు నందు ఆనందించిరి.తదుపరి ఆ ప్రత్యేక సభనేర్పాటు చేసినవారు జాషువా దంపతులను పూలమాలలతోను,శాలువాలతోను కప్పి సత్కరించిరి.

2011డిశంబరు19వ తేదీ సోమవారం కాకినాడ కొండయ్యపాలెం దగ్గర జరిగిన బహిరంగ సభలో జాషువాగారు రిక్కీగూటం గారు వాక్యపరిచర్య చేసిరి . ఆ కూటమునకు రిక్కీగూటంగారు అధ్యక్షతవహించిరి.అనేకులు హాజరై దేవుని వాక్యమును, యేసుక్రీస్తును గూర్చిన సత్యమును విని ఆనందించిరి,ఆత్మీయముగా బలపడిరి. ఆ ప్రత్యేక కూటమును వాసుగారు,తమసతీమణిభాగ్యలక్ష్మి గారు ఏర్పాటు చేయించుకొనిరి.గతసంవత్సరములో వారి 4 సంవత్సరముల కుమార్తె 3వ అంతస్థు నుండి క్రిందపడిబ్రదికి ఆ రోగ్యముగా యున్నందున దేవునికి కృతజ్ఞతచెల్లిస్తు ఈ ప్రత్యేక కూటమును ఏర్పాటు చేయించిరి.హాజరైన వారందరికీ మంచి భోజనముల నేర్పాటు చేసిరి. తదుపరి 2012 జనువరి మొదటి తేదీ ఆదివారము వాసుగారు క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిరి.

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - ౩౨ జనవరి - ౨౦౧౨ సంచిక - ౬


## కుమారుని ఘనపరచుడి
## (Honour the Son)

ఒక మారు యేసు ప్రభువు ఇట్లు చెప్పారు : "తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారు నికి అప్పగించియున్నాడు ; కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు" (యోహాను 5:22,23). మానవ జీవితధ్యేయము ఒకే ఒక్కటి: "దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండెవలెను. మానవ కోటికి ఇదియేవిధి"(ప్రసంగి 12:13). అయితే దేవుని యొద్దకు వెళ్ళుటకు "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నాద్వారా నే 14:6). మరియొక సందర్భములో, నే తప్ప ఎవడు తండ్రి యొద్దకు రాడని యేసుప్రభువుచెప్పారు(యోహాను14:6నేనును తండ్రియు ఏకమై యున్నాము; నన్ను చూచినవాడు తండ్రిని చూచి యున్నాడని ఆయన చెప్పారు (యోహాను 14:9,10:30). మనము తండ్రియైన దేవుని ఘనపరచాలంటే, కుమారుడైన

క్రీస్తును ఘనపరచాలి. మేము క్రీస్తును ఘనపరచుచున్నామని అనేకులు చెప్పుకొంటారుగాని, నిజానికి వారు తమ పెదవులతో మాత్రమే ఆయనను ఘనపరుస్తారు; వారి హృదయం మాత్రము ఆయనకు దూరముగా ఉంటాది. "ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని, వారి హృదయము నాకు దూరముగా వున్నది" అని ప్రభువు చెప్పారు (మార్కు 7:6). అనేకులు ఆయనను ప్రభువా, ప్రభువా అని పిలుస్తారుగాని, ఆయన చిత్తానికి లోబడరు. "నేను చెప్పుమాటల ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు ? " అని యేసుప్రభువు ఒకసారి ప్రశ్నించారు (లూకా 6:46). అయనే సర్వాధికారి యని మనము గుర్తించి, ఆయన యందు విశ్వాసముంచినప్పుడు ఆయన యిచ్చే ఆజ్ఞలన్నిటికి లోబడ్తాము, యిది చాల సూక్ష్మమైనది. నేనాయనను నమ్ముచున్నాను గాని బాప్తిస్మము పొందను, ఆయనను నమ్ముదును గాని నాపాత అలవాట్లను మార్చుకోను అని రకరకాల సాకులను కొందరు చెబుతారు. అట్టివారు ఆయన చిత్తానికి లోబడుచున్న వారు కారు. వారు అవిశ్వాసులకంటే చెడ్డవారు. ప్రభువు చిత్తానికి లోబడనివాడు, ఆయనను ఘనపరచలేడు.

క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా నేడు మనము ఆయనను ఘనపరచగలము. యేసు తన శిష్యుల కిట్ల చెప్పారు: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధించబడును" (మార్కు 16:15,16). మేము క్రీస్తును ఘనపరచుచున్నామని చెప్పుకొను వారనేకులు ఆయన యిచ్చిన ఈ ఆజ్ఞను నెరవేర్చరు; దానిని యితరులకు బోధించరు. యిది చాల ఆశ్చర్యం! నిజముగా క్రీస్తునందు విశ్వాసముంచిన వారు బాప్తిస్మమును గూర్చి ఏవిధమైన వాగ్వాదము పెట్టుకోరు. రక్షింపబడాలంటే బాప్తిస్మ మక్కరలేదనే దయ్యపు బోధ చేయరు. విశ్వాసియైన ప్రతివాడు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి (అపొ.కా. 2:38). అది దేవుని ఆజ్ఞ, దానికి లోబడితే ప్రభువును ఘనపరచినవారమవుతాము. క్రొత్తనిబంధన కాలములో ప్రజలు విశ్వసించినప్పుడు వెంటనే బాప్తిస్మము పొందారు. వారు కనిపెట్టలేదు. ఈనాడు కూడ క్రీస్తులో రక్షింపబడగోరువాడు కనిపెట్టనవుసరం లేదు; వెంటనే బాప్తిస్మము పొందాలి.

క్రీస్తును ఆయన సంఘము ద్వారా సేవించుచు మనము ఆయనను ఘనపరచగలము. క్రీస్తు నా సంఘమును కట్టుదునని చెప్పారు (మత్త 16:18). ఆయన తన

సంఘాన్ని కట్టారు; దాన్ని తన స్వరక్తమిచ్చి సంపాదించారు (అపొ.కా. 20:28). క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము దేవునికి మహిమ కలుగాలని దేవుని సంకల్పమై యున్నది (ఎఫెసీ 3:21).

మానవులు స్థాపించిన మతశాఖలు, మతములు నేడు అనేకములున్నాయి. వాటి ద్వారా దేవుడు ఘనపరచబడుటలేదు. సరిగదా ఆయన శిష్యులు భిన్నమైన శాఖలవలె చీలిపోవాలని ఆయన ఉద్దేశముకాదు. వారు లోక మంతా వ్యాపించినను ఒకే శరీరముగా, క్రీస్తు శరీరముగా అంటే క్రీస్తు సంఘముగా యుండి ఆయనను సేవించాలని ఆయన సంకల్పమై యున్నది. మానవ కల్పిత శాఖలను వీడి క్రీస్తు స్థాపించిన సంఘములో యుండి ఆయనకు సేవ చేయుటకంటే గొప్ప ఘనత ఇంకొకటి లేదు.

నీవు క్రీస్తు సంఘ సభ్యుడవు కాగోరుచున్న యెడల, యేసుప్రభువునందు విశ్వాసముంచి, నీ పాపముల విషయమై మారుమనస్సు బొంది, పాపక్షమాపణ నిమిత్తము నీటిలోముంచడము బొందుము. ప్రభువు నిన్ను రక్షించి తన సంఘములో చేర్చుకొంటారు, ఆ ఘడియనుండి నీ జీవితంలో ప్రభువును ఘనపరచుటకు ఆరంభించగలవు.

## మొట్టమొదటి క్రీస్తు సంఘము
## (The First Church)

రెండు వేల సంవత్సరముల క్రితము మొట్టమొదటి సంఘము యెరూషలేములో యేసుక్రీస్తుచే స్థాపించబడెను. ఆయన పరిచర్య చేయుచున్నదినాల్లో నాసంఘ మును నేను కట్టుదును అని ఆయన చెప్పారు (మత్తయి 16:18). ఆయన ఒకే ఒక్క సంఘమును స్థాపించుటకు వాగ్దానము చేసెను అది ఆయన సంఘము.

క్రీస్తు సంఘము సామాన్య సామగ్రితో నిర్మించబడలేదు. అది రాయి, కర్ర, యినుముతో నిర్మించబడలేదు. అది ఆత్మీయరాళ్లతో నిర్మించబడెను. యేసు క్రీస్తు దాని పునాది (1 కొరింథీ 3:11). అయనే దాని ముఖ్యమైన మూలరాయి (1 పేతురు 2:6; అపొ.కా. 4:11). క్రైస్తవులు అనే సజీవమైన రాళ్లతో క్రీస్తు సంఘము నిర్మించబడింది (1పేతురు 2:5). అందువలన రక్షింపబడిన ప్రతివారు ఆ సంఘముతో ప్రభువుచే చేర్చబడుచు న్నారు (అపొ. కా. 2:47). క్రీస్తుసంఘ ఆరంభదినాన్ని గూర్చి అపొ.కార్యములు రెండవ

అధ్యాయము చెప్పుచున్నది, తదుపరి అధ్యాయాలు వేర్వేరుచోట్ల స్థానిక క్రీస్తు సంఘము లెట్లు స్థాపించబడెనో చెప్పుచున్నవి. క్రీస్తు సువార్త ప్రకటింపబడిన చోట క్రీస్తు సంఘము స్థాపింపబడెను. ప్రభువు సంఘమునకు హెచ్చరికలుగా క్రొత్త నిబంధన పత్రికలు వ్రాయబడెను.

వందలాది సంవత్సరముల మట్టుకు భూమి యందంతటా క్రీస్తు సంఘమే వుండెను. లేఖనములలో అది దేవుని సంఘము (1కొరింథీ 1:2), దేవుని మందిరము (1కొరి 2:15), క్రీస్తు సంఘము (రోమా 16:16) అని పిలువబడెను. కేథలిక్కు సంఘము (క్రీ॥శ 606), లూథరన్ (క్రీ॥శ 1530), ఎపిస్కోపల్ (క్రీ ॥శ॥ 1534), ప్రెస్బిటేరియన్ (క్రీ॥ శ 1739) మొదలగు డినామినేషన్లన్నియు మానవకల్పితములే. అవేమీ ఉద్భవించక ముందునుండే క్రీస్తు యొక్క సంఘమున్నది.

ప్రభువు యొక్క ప్రతిస్థానిక సంఘము స్వాతంత్ర్యముకలిగి యున్నది . అయినను స్థానిక సంఘములన్నియు క్రొత్తనిబంధన లేఖనములను బట్టి ఒండొరులతో సహవాసము కలిగి యున్నవి. ప్రతిస్థానిక సంఘము స్వయం ప్రతిపత్తి కలిగి పెద్దలచే పాలింపబడును. ఆపెద్దలు కాపరులనియు, అధ్యక్షులనియు, పర్యవేక్షకులనియు లేఖనములు చెప్పుచున్నవి (తీతు 1:5-9, 1 తిమోతి 3:1-7; ఎఫెసీ 4:11; 1 పేతురు 5:1-4). ఈమనుష్యులు తమ స్థానిక సంఘమునుండి స్థానిక సంఘ సభ్యులచే లేఖనార్థమైన అర్హత కలిగి యుండుటను బట్టి ఎంపిక చేయబ డుదురు. ప్రతిస్థానిక సంఘము లోను ఇద్దరుగాని, అంత కంటె ఎక్కువ గాని పెద్దలు లేక కాపరులుందురు.

మరల ప్రతిస్థానిక సంఘము అర్హతగలవారిని పరిచారకులుగా ఏర్పాటు చేసికొనును (1తిమో 3:8-13). ఈ మనుష్యులు సంఘావసరతలకొరకు పరిచర్య చేయుదురు. (అపొ.కా. 6:1-6). బోధకులు, ఉపదేశకులుస్థానిక సంఘములో వాక్యోపదేశము చేతురు (1 తిమో 4:2 ; రోమా 10:13-15; ఎఫెసీ 4:11; హెబ్రీ 5:12).

అనేక సంవత్సరముల మట్టుకు ఒకే ఒక్క సంఘముండెను. ప్రతి స్థానిక సంఘము స్వతంత్రము కలిగి, స్వీయ పాలనతో, క్రొత్త నిబంధనయే తన మార్గదర్శిగా, పెద్దలు పరిచారకుల చేపాలింపబడుచు, బోధకులు, ఉపదేశకులుచే బోధింపబడుచు కొనసాగుచుండెను. ప్రతి స్థానిక సంఘారాధన బోధ అంతా ఒకే లాగుండెను (1కొరింథీ 16:1-2; అపొ.కా. 20:4; కొలస్సె 3:16).అయితే కొంత కాలానికి కొన్ని స్థానిక సంఘములు క్రొత్త నిబంధ నను

నిర్లక్ష్యము చేసి మానవ కల్పిత అభిప్రాయములను అను సరించుటకు మొదలిడినవి. మొదటిగా సంఘపెద్దల విషయములలో మార్పులు సంభవిం చెను. ఒకే సంఘములో యున్న పెద్దలలో ఒకని స్థాయి మిగతావారిపై హెచ్చింపబడెను. అట్టివానిని వీరు బిషప్ అని పిలువ మొదలిడిరి. ఈలాంటి బిషప్పులు మిగతా సంఘాలలో యున్న బిషప్పులతో కలిసికొనుట కారంభించిరి. కొన్ని వందల సంవత్సరముల తరువాత ఈ బిషప్పులు తమలో ఒకరిని పోపుగా ఎన్నిక చేసికొనిరి. అతడు బిషప్పులకు ముఖ్య బిషప్పాయెను.

ఇవ్విధముగా కొంతకాలానికి క్రీస్తు సంఘము క్రొత్త నిబంధననుండి తొలగిపోవుట వలన సంపూర్తిగా కలుషితమాయెను. ఈ కలుషిత మార్పుల నుండి కేథలిక్కు సంఘము ఆవిర్భవించెను. ఈకేథలిక్కు సంఘము తదుపరి రోమన్ కేథలిక్కు, గ్రీకు ఆర్థోడాక్సు అను సంఘములుగా చీలికలాయెను. కేథలిక్కు సంఘము నుండి మరికొన్ని గుంపులుగా విడిపోయి, లూథరన్ మరియు ఆంగ్లికన్ సంఘములుగా చీలిరి. కాలము గడచుకొలది వీరు ప్రెస్బిటేరియన్, బాప్టిస్టు, మెథడిస్టు సంఘములుగా చీలిపోయిరి. వీరిలోనుండి మరి కొన్ని శాఖోపశాఖలు ధ్భవించెను. నేడు వేలకొలది మానవ కల్పిత డినామినేషన్లున్నవి గాని క్రీస్తు సంఘమయితే ఒకే ఒక్కటివున్నది.

ఈరకమైన భ్రష్టత్వము సంభవించునని పరిశుద్ధాత్ముడు క్రొత్తనిబంధన లేఖకుల ద్వారా ముందుగనే హెచ్చరించెను (2 థెస్స 2:1–12; 1 తిమో 4:1–3; 2 తిమో 4:3–4; 2 పేతు 2:1–3). "అయితే కడవరిదినములలో కొందరు అబద్ధికుల బోధయందు లక్ష్యముంచి విశ్వాసభ్రష్టులగుదురని ఆత్మతేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు వాతవేయబడిన మనస్సాక్షి గలవారై వివాహము నిషేధించుచు సత్యము విషయమై అనుభవజ్ఞానము గల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు" (1 తిమోతి 4:1–3).

పెద్దలైన కొందరు ప్రభువు సంఘములోనికి అసత్యమును కొనితెత్తురని అపో.పౌలు హెచ్చరించాడు (అపో.కా. 20:28–30). క్రీస్తు స్థాపించిన మొట్టమొదటి సంఘము నేటికిని యున్నది. ఆయనదైన ఈ సంఘమునకే రక్షింపబడినవారిని ఆయన అనుదినము నేటికిని చేర్చుచున్నారు. మానవకల్పిత సిద్ధాంతములు, డినామినేషన్లు విడిచి, క్రొత్తనిబంధన బోధకు విధేయులైన వారెక్కడ వున్నను

అక్కడ క్రీస్తు సంఘమును నేడు మనము కనుగొన వచ్చును.

మిత్రుడా యేసు ప్రభువు స్థాపించిన ఆ మొట్టమొదటి సంఘములో నీవు సభ్యుడవా ?

-లూయిస్ రష్‌మోర్

## బోధకులు - వారి పని, బాధ్యతలు
## (Preachers - Their Work and Responsibilities)

బోధకుల పనిని గూర్చి చెప్పే అధికారిని నేను కాను గాని తమ పనిని చక్కగా నిర్వర్తించగల బోధకులు మనకు అవుసరం అని ఎరుగుదుము. మాకొక మంచి బోధకుని పంపించండి అని పలు మారులు సహోదరులు మమ్మును అడుగుచు యుంటారు. అయితే మంచి బోధకుని పనిని గూర్చి కొన్ని తలంపులను దిగివ యుంచగోర్తాను.

**బోధకుడు చేయకూడని కొన్ని సంగతులు:**

బోధకుడు కొన్ని పనులు ఎట్లు చేయాలో అట్లే అతడు చేయకూడని వాటిని గూర్చికూడముందు కొంత యోచింతము.

**1. బోధకుడు యితరులతో పోటీ చేయు వినోద కర్త కాకూడదు :**

వినోదము కలిగించుట అతని పనికాదు. ఆ పని చేయుటకు పోటీ పడు వాడు బోధకునిగాను, వినోదకర్తగాను కూడ విఫలమగును. సువార్తను సంతోషముతో బోధించు వానిగ అతడుండాలి. అయితే వారు బోధించురీతినిబట్టి సువార్త మరుగుకాకూడదు. సువార్త స్థానములో వేరొక దానిని యుంచలేము.

**2. సంఘము యొక్క పని అంతటినీ బోధకుడే చేయుటకు ప్రయత్నించరాదు :**

బోధకుడే పనులన్నీటిని చేయ గలిగితే అతడు సంఘ సభ్యులకు రావలసిన దీవెనలను అపహరించు వాడగును, సరిగదా సంఘ సభ్యులను పాడు చేసిన వాడగును. అన్ని పనులు తానే చేసే బోధకుడు మంచి బోధకుడు కాదుగాని సభ్యులందరు పనిచేసేలాగున చూచి వారిని సంతోషపెట్టువాడు మంచి బోధకుడు. సంఘసభ్యులనందరినీ చురుకుగా పనిచేయించేవాడు మంచి బోధకుడు. సోమరి యొక్క మెదడు దయ్యాలపుట్ట అనునానుడి నిజం. ప్రజలు దేవుని కొరకు పని చేయనప్పుడు వారు అపరాధములలో పడుదురు. వారి సమయాన్ని ఎట్లు సద్వినియోగం చేయాలో వారెరుగరు. మన తీరిక సమయాన్ని ఎట్లు వినియోగించాలో యనునది ఒక పెద్ద సమస్యే. మనం దేనిని సంపాదించామో దానినే కోల్పోవుటకు ఆ సమయాన్ని వినియోగిం

చే ప్రమాదమున్నది. అందువలన సంఘములో యున్న ప్రతి సభ్యుడు, సభ్యురాలు దేవుని కొరకు పనిచేసే ప్రణాళికలను సిద్ధపరచుకోవాలి.

**3. బోధకుడు తన సమయాన్నంతటినీ గృహ దర్శనములకే వాడరాదు :**

బోధకుడు తన సమయాన్ని వేరే ఒక చోట గడుపుచు ప్రయోజనకరమైన బోధను చేయలేడు. అతడు కొంత మట్టుకు గృహ దర్శనములు చేయుట మంచిదే , అయితే గ్రంథపఠనము కొరకు, ప్రసంగ సిద్ధపాటు కొరకు ఎక్కువ సమయాన్ని వినియోగించవలెను. ఏ రకమైన సిద్ధపాటు లేక ప్రసంగించుటకుపకరించు బోధకుడు తనకు తన సంఘానికి చేటు తెచ్చును. దేవుని వాక్యమునుండి పాఠములను వినుటకు సభ్యులు వస్తారు, గాని బోధకుని అరుపుల కొరకు కాదు. బోధకుడు తన ప్రసంగాన్ని సిద్ధపరచుకొనుటమాని సభ్యుల ఇండ్లచుట్టూ తిరుగుచు వారిని ఆరాధనకురావాలని ప్రోత్సహించి, చవుకబారు పాఠాన్ని అందిస్తే వారు నిరుత్సాహపడుదురు. ఆరాధనకు హాజరగుట నిర్లక్ష్యము చేతురు. ప్రతి వారము గోజాడబడు సభ్యులు ఎందుకు పనికిరారు

**4. బోధకుడు ఎన్నడు నిరంకుశుడు కాకూడదు :**

ఒక్కడే సంఘమునంతా నడుపుట దేవుని వాక్యానికి భిన్నముగా యుండును. బోధకుడొక్కడే, లేక సంఘపెద్ద ఒక్కడే సంఘమును నడిపించాలని దేవుడు కోరలేదు. క్రీస్తు సంఘము ఒక మనుష్యుని సంస్థకాదు, లేదా ఒక స్త్రీ యొక్క సంస్థ కాదు, దేవుడు సంకల్పించిన రీతిగా దానిని నడిపించాలి.

**5. బోధకుడు వర్గభేదాలకు తావీయకూడదు :**

సంఘములో భేదా భిప్రాయము లున్నట్లయితే, బోధకుడు ఏదో ఒక గుంపుతో ఏకీభవించకూడదు. అతడొక అభిప్రాయముతో ఏకీభవిస్తే, తక్షణమే వేరొక అభిప్రాయము గలవారు అతనిని శంకింతురు. భేదాభిప్రాయములు గల సహోదరులను ఏకాభిప్రాయము, ఏక తాత్పర్యము గలవారిగ చేయుటకు అతడు ప్రయత్నించాలి. "సమాధాన పరచువారుధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు" అను మాటను అతడెన్నడు మరువరాదు. (మత్తయి 5:9). బోధకుడు సంఘములో శాంతికొరకు లేదా అశాంతి కొరకు ఎక్కువ చేయగలడు. సంఘములో యున్న సమస్యల కొరకు తరుచు బోధకుడు నిందించబడుట కద్దు.

**బోధకుడు చేయదగిన సంగతులు**

**1. మొదటిగా బోధకుడు సువార్త ప్రకటించాలి :**

సువార్తికుడైన తిమోతికి అపో. పౌలు ఇట్లు వ్రాసాడు : "దేవుని యెదుటను

సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను ఆయన ప్రత్యక్షత తోడు ఆయన రాజ్యముతోడు నేను ఆనబెట్టి చెప్పునదేమనగా వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయ మందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘ శాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము" (2 తిమో 4:1-2). కేవలము ప్రసంగించుటయే గాక బోధకుడు చేయవలసిన అనేక పనులుంటాయి. నిజమే , గాని బోధించుట అతని ప్రథమ కర్తవ్యము. మిగతావన్నీ ద్వితీయములే.

**2. ప్రజలు సంఘసమావేశములకు ఇష్టపూర్వకముగా హాజరయ్యేలాగున బోధకుడు పని చేయాలి :**

ప్రజలు బుద్ధిపూర్వకముగా కూటములకు హాజరు కాకపోతే అది వారికి నిష్ప్రయోజనము. కూటములు ఆత్మీయముగా, సహాయకరంగా యుండేలాగున చేయుట వలన బోధకుడు సహాయపడగలడు. అతడు భావపూరితమైన ప్రయోజనకరమైన ప్రసంగములను సిద్ధపరచుకోవాలి, ప్రసంగించాలి. అనేకులు తమ కష్టాలలో, బాధలలో కృంగుచు ఆరాధనకు వస్తారు. దేవుని గ్రంథము నుండి అట్టివారికి సహాయము లభించునట్లు బోధకుడు ప్రసంగించాలి. నిరుత్సాహములో యున్నవారికి ప్రోత్సాహము లభించాలి. దేవుని ప్రేమ, దయ మొదలగు వాటితో అతడు కూడ నింపబడి యుండాలి.

కూటములకు హాజరగువారికి జీవాహారము పంచిపెట్టుట బోధకుని పని. అతడు అలసిపోయి, సొలసిపోయి, దు:ఖములో మునిగిపోయి యుంటే ఆ పని చేయలేడు. అతడు భావోద్రేకుడు కాకూడదు. క్రీస్తు సువార్తను చాటుసరికి అతడు మంచి మానసిక ఆత్మీయ , భౌతిక స్థితిలో యుండాలి.

**3. బోధకుడు ఎల్లవేళలా సంఘ పెద్దలతో సంప్రదింపులు జరపాలి :**

పెద్దలను సన్మానించుబోధకుని పనిని పెద్దలు బలపరుస్తారు. అయితే చాల మంది పెద్దలు తమ పనిని గూర్చి ఎరిగినవారు కారు. యిది విచారకరం. అయితే సంఘ పెద్దలను అధిగమించి పనిచేయుట బోధకుని కర్తవ్యము కాదు. అతడు భవిష్యత్ ప్రణాళికను సిద్ధపరచి సంఘానికి, పెద్ద లకు సమర్పించాలి. అతడు మితిమీరిన ఉత్సాహాన్ని ప్రదర్శించకూడదు. సంఘములో ఏ చిన్న పని జరగించాలన్నా ముందు పెద్దల సంప్రదింపులతో సహకా రముతో జరిగించాలి.

**బోధకుడు నిర్మాణాత్మకముగా పనిచేయాలి :**

నిజమే, అతని పనిలో బోధకుడు కొన్ని సంగతులు పడగొట్టవలసి వచ్చు

ను. మత శాఖల తత్వము తప్పు, దానిని పడగొట్టాలి. అదేరీతిగా ప్రతి విధమైన దుష్టత్వము పడగొట్టబడాలి. అయితే పడగొట్టడము కంటే కట్టడం మరీ కష్టం. పడగొట్టడం ఎవరైనా చేయ గలరు. గాని చాల తక్కువ మంది కట్ట గలరు. ఆరాధనలో వాద్య సంగీతము తప్పు అని ఏ బోధకుడైనా చూపించగ లడు. అయితే సంఘములలో పాటలు పాడుట నేర్ప కపోతే అతని ప్రయత్నము వ్యర్థము. ఆరాధనకు సంఘకృషికి దేవుని సంకల్ప మే మంచిదని బోధకుడు సభ్యులకు నేర్పించాలి.

**లోకమంతా తనను గమనించుచున్నదని బోధకుడు తెలిసికోవాలి :**

బోధకుడు ఒక విలన్‌లాగ ప్రవ ర్తిస్తే, సంఘమంతా అతనిని కూడ అట్లే అనుకరిస్తాది. అట్టి వారిని ఎవరు గౌర వించరు. సువార్తను బోధించువాడు తన తల పైకెత్తుకొని నడిచేవాడవ్వాలి. అతడు దేవుని కుమారుడు. తన్నుతాను గౌరవిం చు కొనువానిని ప్రజలు కూడ గౌర విస్తారు. ఒకడు అతిగా ప్రవర్తించనక్కర్లేదు, వేషధారిగ అసలుండకూడదు. స్వార్థపరు లను ప్రజలు ద్వేషిస్తారు. సువార్త బోధకుడు తన సంభాషణను జాగ్రత్తగా గమనించు కోవాలి. పనికిమాలిన విషయాల్లో తన తలదూర్చకూడదు. ఒక వేళ ఆటలలో ఆసక్తిగలవాడైతే, యధార్థముగానే ఆటలు ఆడాలి. ఓడిపోయినా సంతోషంగా యుం డాలి.

## సంఘమునకు కొన్ని సలహాలు

**మీ బోధకుని ప్రోత్సహించండి :**

అట్లు చేయుట వలన అతనికి గొప్ప సహాయం చేయుదురు. మీరనుకొనిన దానికంటే అతని పనికష్టమైనది. తమ సమస్యలతో యితరులు అతని దగ్గరకు వస్తారు. గాని తన సమస్యలతో అతుడు ఎవరి దగ్గరకు వెళ్లలేడు. యితరులు నిరుత్సాహపడవచ్చు, నిరాశపడవచ్చు గాని బోధకుడు కాదు. రోగులను దర్శించ డానికి, వివాహములకు, అంత్యక్రియలకు వెళ్లడానికి బోధకుడు నిరాకరించవచ్చును గాని బోధకుడు అట్లు చేయలేడు. తనకు కాని అనేక సమస్యలను బోధకుడు పరిష్కరి స్తాడు. అనేకుల బాధలను భరిస్తాడు. గనుక స్థానిక సంఘ సభ్యులు తమ బోధకుని తరుచు ప్రోత్సహించాలి. అతని గూర్చి మంచి మాటలు పలకాలి.

**మీ బోధకునికి మంచి జీతము నియ్యాలి :**

మంచిగా చదువుకొని, చక్కగా బోధించే బోధకుడు కావాలని అన్ని సంఘముల వారు తలుస్తారు. సువార్త బోధించుటకు తర్ఫీదునొందుటకు ధనం అవసరం. నిజమే, ప్రపంచములో బోధకు ని పని ముఖ్యమే, అయినను సంఘములు తమ బోధకునికి అతి స్వల్ప జీతము నిస్తారు

! పనివారైతే రోజుకు కొన్ని గంటలే పనిచేస్తారు. గాని బోధకుడైతే రోజుకు 24 గంటలు డ్యూటీలో ఉన్నవాడే.

అనేకసార్లు బోధకులు అప్పుల లలో పడ్డారు. అతడెల్లప్పుడు ఖరీ దైన దుస్తులే ధరించాలని బలవంత పెట్టవద్దు. అతని అవసరములన్నిటిని తగురీతిగ స్థానిక సంఘము తీర్చేలాగున సరియైన జీతమునియ్యాలి. నిజమే జీతము కొరకు ఒకడు బోధకుడు కాకూడదు. గాని బోధించేవానికి సంఘం మంచి జీతము నియ్యాలి. ప్రతి స్థానిక సంఘము తమ బాధ్యతల నెరిగియుండాలి.

- ఎల్. ఆర్. విల్సన్

## గొఱ్ఱెల కాపరులు
## (The shepherds)

ఆదేశములో కొందరు గొఱ్ఱెల కాపరులు పొలములో ఉండిరాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా ప్రభువు దూత వారి యొద్దకు వచ్చి నిలిచెను (లూకా 2:8,9).

అయితే ఆ దూత –భయపడకుడి ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు మీ కొరకు రక్షకుడు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు " (లూకా 2:10,11).

పై వాక్యభాగములను మనము పరిశీలించినట్లయిన గొఱ్ఱెల కాపరులకు ప్రభువు దూత ప్రత్యక్షమై ఒక మహా సంతోషకరమైన సువర్తమానమును తెలియజేసినది. 1 ఈ గొఱ్ఱెల కాపరులు ఎవరు ? 2 ప్రభువు దూత గొఱ్ఱెల కాపరులకు ప్రత్యక్షమగుటకు కారణమేమి? 3 వారికి అందించబడిన సువర్తమానము ఏమిటి ?

గొఱ్ఱెలకాపరులు ఎవరు? గొఱ్ఱెల కావరులు అనగా గొఱ్ఱెలను కాచుకొనెవారు. మనదేశములో గొఱ్ఱెలకాపరులు అనగానే గొల్లలు అంటారు. మన దేశములో కుల వ్యవస్థ ప్రకారం గొఱ్ఱెలను కాచుకొనేవారు గొల్లలు, కుండలు చేసేవారు కుమ్మరి. ఇనుప పనిముట్లు చేసేవాడు కమ్మరి చెక్క పరికరములు చేసేవాడు వండ్రంగి కాని ఇక్కడ గొఱ్ఱెలను మేపేవారు గొల్లలు కాదు ఆదేశములో అనగా యూదయ దేశములో గొఱ్ఱెలను కాచేవారు ఎవరనగా లేవీ యులు. ఈ లేవీయులు పగలనక రాత్ర నక ఎల్లవేళల వారి గొఱ్ఱెలమందలను దుష్ట మృగములనుండి

కాపాడు కొనే వారు. ఎ) లేవీయులు ఏమి చేసే వారు? - లేవీయులు యాజక ధర్మమును నిర్వ హించేవారు కొందరు పరిచర్య చేసేవారు. సంఖ్యా 8:24-28లో యెహోవా మోషేకు ఇలా ఆజ్ఞాపించారు - "ఇరవై అయిదేండ్లు మొదలుకొని పై ప్రాయము గలవారు ప్రత్యక్షపు గుడారము యొక్క సేవలో పనిచేయుటకు రావలెను. అయితే ఏబదిఏండ్ల వయస్సు పొందిన పిమ్మట వారు ఆ పని మాని ఊరకుండవలెను. వారు కాపాడవలసిన వాటిని కాపాడుటకు ప్రత్యక్షపుగుడారములో తమ గోత్రపు వారితో కూడా పరిచర్య చేయవలెను గాని పని చేయ వలదు".

కనుక లేవీయులు యాజక ధర్మమును నిర్వహించేవారు. వయసు నిండిన వారు కాపాడవలసిన వాటిని కాపాడుతూ పరిచర్యచేసేవారు.

బి) లేవీయులైన యాజకులు మానవులకు దేవునికి మధ్య సమాధానమును నెలకొల్పేవారు.

దేవునికి మానవునికి మధ్య సమాధానమును లేకపోవుటకు కారణ మేమి? - ఆదాము, హవ్వలు ఆజ్ఞాతి క్రమముచేసి దేవుడు తినవద్దని చెప్పిన పండును తినుట వలన దేవునితో సహవాసమును సమాధానమును కోల్పోయెను. ఆరీతిగా మానవాళి చేయుచున్న పాపములు వలన దేవునితో సమాధానాన్ని కోల్పోయారు. ఆపాప ప్రాయశ్చిత్తము కొరకు యాజకులైన లేవీయులు ఇశ్రాయేలీయులు అర్పించు గొర్రెలను, కోడెలను, మేకలను, పావురములను, గువ్వలను బల్యర్పణగా అర్పించే వారు.

సి) లేవీయులనే దేవుడు ఎందుకు ఏర్పరచుకున్నారు ?

సంఖ్యా 3:11,12 "ఇదిగో నేను ఇశ్రాయేలీయులలో తొలిచూలు యైన ప్రతి పిల్లకు మారుగా ఇశ్రాయేలీయులలో నుండి లేవీయులను నావశము చేసికొనియున్నాను".

మోషే సీనాయి కొండపై నుండి పది ఆజ్ఞలను తీసికొని వచ్చేసరికి ఇశ్రాయేలీయులందరు బంగారు దూడను దేవతగా కొలుస్తూ విచ్చలవిడిగా యున్నారు. అపుడు "మోషే పాళెముయొక్క ద్వారమున నిలిచి యెహోవా పక్షమున నున్న వారందరూ నా యొద్దకు రండి అనగా లేవీయులందరూ అతని యొద్దకు కూడివచ్చిరి" (నిర్గమ 32:26).

సంఖ్యా 3:10-41 "యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - నీవు ఇశ్రాయేలీయులలో ఒక నెల మొదలుకొని పై ప్రాయముగల తొలిచూలుయైన ప్రతీమగ వానిని లెక్కించి వారి సంఖ్యను వ్రాయించుము - నేనే యెహోవాను నీవు ఇశ్రాయేలీయులలో తొలిచూలుయైన ప్రతి

మగపిల్లకు మారుగా లేవీయులను ఇశ్రాయేలీయుల పశువులలో తొలిచూలుయైన ప్రతిదానికి మారుగా లేవీయుల పశువులను నానిమిత్తము తీసికొనవలెను".

ఇలాలెక్కించినపుడు ఇశ్రాయేలీయుల తొలిచూలు మగపిల్లలు లేవీయుల కంటే 273 మంది ఎక్కువగా యుండుట వలన వారి యొద్ద నుండి తలకొక అయిదేసి తులముల వెండిని వారి విమోచన కొరకు అహరోనుకు వారి కుమారులకు ఇయ్యవలెను. ఇది విమోచనధనము (సంఖ్యా 3:44-50).

ఇలా ఏర్పరచుకొన్న లేవీయులను యెహోవా చెప్పినట్లుగా పరిశుద్ధపరచి ఇశ్రాయేలీయుల కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు ప్రత్యక్షగుడారములో సేవ చేయుటకు, పరిచర్యచేయుటకు అహరోనుకు అతని కుమారులకు అప్పగించబడెను.

డి) యాజకులైన లేవీయులు ఇశ్రాయేలీయుల ప్రాయశ్చిత్తముకొరకై బలులను అర్పించేవారు.

1) దహనబలి : (లేవి 1:3,4) ఇది యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము. దీనిని నెల నెల అర్పించాలి (సంఖ్యా 28:11).

2) పాపపరిహార్థబలి (లేవి 4:2-3). పాపముల ప్రాయశ్చిత్తముకై అర్పించాలి.

3) అపరాధపరిహారార్థబలి (లేవి 5:7,16). పరిశుద్ధమైన వాటి విషయములో తెలిసీ, తెలియక చేసిన అపరాధముల విషయమై అర్పించాలి.

4) సమాధాన బలి (లేవి 3:1). దేవునితో సమాధానపడుటకు అర్పించాలి, లేవి 5:6,7 ప్రకారము ఆడుగొఱ్ఱె పిల్లను గాని లేని ఎడల 2 తెల్ల గువ్వలను గాని 2 పావురములనుగాని లేక (లేవి 5:11) తూమెడు గోధుమ పిండిలో పదియవ వంతు గాని అర్పించవలెను.

ఈ బలి పశువులునిర్దోష మైనవిగా ఉండాలి. బలి ఇచ్చే గొఱ్ఱెపిల్లపై లేక బలిపశువు చేతులుంచి బలి అర్పించి పాపము చేసిన వారి విషయమై ప్రాయశ్చిత్తము చేయును. కుంటిదానిని గాని, గుడ్డి దానిని గాని జబ్బు దానిని గాని, క్రూరమృగములచే గాయపరచబడిన వాటిని గాని దేవునికి బలిగా అర్పించ కూడదు బల్యర్పణకు అర్పించే గొఱ్ఱెపిల్ల నిర్దోషమైనదిగా ఉండాలి.

కనుక ఇశ్రాయేలీయుల పాపములకొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు ఉపయోగించు గొఱ్ఱెలను ఈ గొర్రెల కాలపరులు బహుజాగ్రత్తగా కాయుచుండెడివారు. అంతేగాక ఇశ్రాయేలీయులకు వాటిని అమ్మేవారు. (యోహాను 2:13-16). యూదుల పస్కాపండుగ సమీపింపగా యేసు యెరూషలేమునకు వెళ్ళి దేవాలయములో ఎడ్లను, గొఱ్ఱెలను,

పావురములను అమ్మువారు రూకలు మార్చువారును కూర్చుండి యుండుట చూచి తాళ్ళతో కొరడాలు చేసి గొఱ్ఱెలను, ఎడ్లనన్నింటిని దేవాలయములో నుండి తోలివేసి రూకలు మార్చువారి రూకలు చల్లి వేసి వారి బల్లలను పడద్రోసి పావురములు అమ్ము వారితో – వీటిని ఇక్కడ నుండి తీసికొని పొండి. నాతండ్రి ఇల్లు వ్యాపారపుటిల్లుగా చేయకుడని చెప్పెను.

**2) ప్రభువు దూత గొఱ్ఱెలకాపరులకు ప్రత్యక్షమగుటకు కారణము :-**

పాపముల ప్రాయశ్చిత్తము కొరకై బల్యర్పణములు అర్పించవలసిన అవు సరము లేదు. ఎందుకనగా మానవులను రక్షించుటకొరకు రక్షకుడు పుట్టియున్నాడు. ఇక గొఱ్ఱెల కాపరులు తమ మందలను జాగ్రత్తగాకాయవలసిన అవసరములేదు. రక్షకుడు పుట్టియున్నాడనే సువార్తమానము వారికి ప్రభువు దూత ముందుగా తెలియ పరచెను.

లూకా 2:15. తరువాత గొఱ్ఱెల కాపరులు – "జరిగిన ఈ కార్యమును ప్రభువు మనకు ముందుగా మనకు తెలియ జేసియున్నాడు." (లూకా 2:20). అంతట ఆ గొఱ్ఱెలకాపరులు తమతో చెప్ప బడినట్టుగా తాము విన్నవాటిని కన్నవాటిని గూర్చి దేవుని మహిమపరచుచు స్తోత్రము చేయుచు తిరిగి వెళ్ళిరి.

3). ఆ రక్షకుడు ఎవరు ? "దావీదు పట్టణమందు రక్షకుడు మీకు పుట్టి యున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు". (లూకా". 2:11). మత్తయి 1:21 "తన ప్రజలను వారిపాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరుపెట్టుదువు. యోహాను1:29 యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి – "ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" అని పలికెను. (1తిమోతి 2:5,6). "దేవుడొక్కడే నరులకు దేవునికిని మధ్యవర్తియు ఒక్కడే ఆయన క్రీస్తు యేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్ను తానే సమర్పిం చుకొనెను. మత్తయి 20:28 మనుష్య కుమారుడు పరిచారము చేయించు కొనుటకు రాలేదుగాని అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకు వచ్చెనని చెప్పెను".

యోహాను 10:11 "నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని. మంచికాపరి తన గొఱ్ఱెల కొరకు తన ప్రాణమును పెట్టును" అని యేసు చెప్పెను.

యేసుక్రీస్తు ప్రజలందరి పాపముల పరిహారార్థమై సిలువలో బలియై మానవులకు రక్షణను అనుగ్రహించాడు. ఆయన యందు విశ్వసించుట ద్వారా కృప చేతనే మనకు రక్షణ కలుగుచున్నది అని

నమ్మిబాప్తిస్మము పొందిన వాడు రక్షింప బడును .

అయనే దేవునికి నరులకు మధ్య వర్తియై దేవునితో సమాధానాన్ని కలుగ జేసెను. కనుక పాపపరిహారార్ధమై గొర్రె లను ఎడ్లను అర్పించ వలసిన అవస రము లేదు. అందుచేతనే ఈ రక్షణ సువర్త మానము గొర్రెల కాపరులకు తెలియ జేయబడినది.

4) రక్షణ ఎందుకు ? నరకము నుండి తప్పింపబడి నిత్యజీవములో ప్రవేశించి దేవుని మహిమ పరచుటకు మాత్రమే. లూకా 1:75 మనము శత్రు వుల చేతిలో నుండి విడిపింపబడి మన జీవితకాలమంతయు నిర్భయులమై. ఆయన సన్నిధిని పరిశుద్ధము గాను నీతి గాను ఆయనను సేవింపను అనుగ్ర హించుటకు ఈ రక్షణను కలుగజేసెను.

-బి.యస్.ఎ. సువార్త

## నా తమ్మునికి నేను కావలి వాడనా ?
## (Am I my Brother's Keeper ?)

మన మొదటి తలిదండ్రులయిన ఆదాము, హవ్వలకు కయీను, హేబెలు అను ఇద్దరు కుమారులుండిరి. కయీను భూమిని సేద్యపరచువాడు, హేబెలు గొర్రెల కాపరి. వాక్యం ఏంచెబుతుందంటే – "కొంతకాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. హేబెలు కూడా తన మందలో తొలిచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును, అతని అర్పణను లక్ష్యపెట్టెను. కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్నబుచ్చుకొనగా, యెహోవా కయీ నుతో – నీకు కోపమేల ? ముఖము చిన్నబుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచి యుండును. నీ యెడల దానికి వాంఛకలుగును నీవు దానిని ఏలుదు వనెను. కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను. వారు పొలములో ఉన్నపుడు కయీను తన తమ్ముడైన హేబెలు మీద పడి అతనిని చంపెను. యెహోవా – నీ తమ్ముడైన హేబెలు ఎక్కడ ఉన్నాడని కయీను నడుగగా అతడు –నేనెరుగను, నాతమ్మునికి నేను కావలి వాడనా? అనెను" (ఆది 4:4-9).

చాల కుటుంబాలలో జ్యేష్టుడు మిగిలిన చిన్నబిడ్డల బాధ్యత తీసుకుంటూ వారికి మాదిరికరంగా ఉండాలని తల్లి దండ్రులు అంటారు. అక్క అయిన మిర్యాము బాలుడైన మోషేను గూర్చి జాగ్రత్త తీసి కొంది. మన తోటివారితో గల సంబంధాలపైన దేవునితో మనకు గల సంబంధంపైన మన జీవితం అంతా ఉంది. దేవుని ఆజ్ఞలకు లోబడడం ద్వారా, ప్రార్థించడం ద్వారా, దేవుని వాక్యము ధ్యానించడం ద్వారా దేవునితో మనకున్న సంబంధాన్ని మనం బలపరచుకుంటాం. దేవుడు సీయోను పర్వతం మీద ఇశ్రాయేలీయులకు పది ఆజ్ఞలు ఇచ్చారు. యేసు ప్రభు వాటిని రెండు భాగాలుగా కుదించారు. "నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణఆత్మతోను, నీపూర్ణ మనసుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెనను నదియే. ఇది ముఖ్యమైనదియు, మొదటి దియునైన ఆజ్ఞ. నిన్ను వలె నీపొరుగు వాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దాని వంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవి". (మత్తయి 22: 36-40). రోమా 13:8-10; ఆది 3:14. "నేను మిమ్ము ను ప్రేమించిన ప్రకారము, మీరొక నినొకడు ప్రేమిం చవలెననుటయే నా ఆజ్ఞ" అని యేసు ప్రభువు వారు చెప్పారు (యోహాను 15:12;13:35).

అపొస్తులుడైన యోహాను రాస్తున్నారు –" మన మొకనినొకడు ప్రేమింపవలెననునది మొదటినుండి మీరు వినిన వర్తమాన మేగదా. మనము కయీను వంటివారమై యుండరాదు. వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను, వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతిగలవియునై యుండెను గనుకనే గదా? (1యోహాను 3:11-12).ఎవడైనను – "నేను దేవుని ప్రేమిం చుచున్నానని చెప్పి తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును. తాను చూచిన తన సహోదరుని ప్రే మింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింప లేడు. (1యోహా 4:20). థెస్సలోనికలో నున్న క్రైస్తవులకు పౌలు ఇలా వ్రాస్తున్నాడు "సహోదర ప్రేమను గూర్చి మీకు వ్రాయనక్కరలేదు, మీరు ఒకనినొకడు ప్రేమించుటకు దేవుని చేత ఏర్పరచబడితిరి" (1 థెస్స 4:9).

సంఘమునకు యేసుక్రీస్తు ప్రభువుశిరస్సును క్రైస్తవులమైన మనము ఆయన శరీరమై యున్నాము. క్రైస్తవుడైన ప్రతీ వ్యక్తి క్రీస్తు శరీరము యొక్క భాగమునై యున్నాము. "ఒక్క శరీరములో అనేక

అవయవములుండినను ఈ అవయవము లన్నిటికిని ఒక్క పని యేలాగుండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నా ము (రోమా 12:5,6) “శరీరములో వివాదములేక, అవయవములు ఒక దానికొకటి యేకముగా పరామర్శించులా గున, దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత, కలుగచేసి, శరీరమును అమర్చి యున్నారు, కాగా ఒక అవయవము శ్రమపడినపుడు అవయవ ములన్నియు దానితో కూడా శ్రమపడును ఒక అవయ వము ఘనత పొందునప్పుడు అవయవ ములన్నియు దానితో కూడా సంతోషిం చును. అటువలె మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరువేరుగా అవయువ ములై యున్నారు”(2 కొరింథీ 2:25– 27).

ఒక శరీరము యొక్క లేదా ఒక కుటుంబముయొక్క సభ్యులమైయుండి మనము ఒకరికొకరము అబద్ధమాడరాదు “ఒకనితోనొకడు అబద్ధమాడకుడి, ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడా పరిత్యజించిరి “(కొలస్సి 3:9). మనము ఒకరికొకరము అవయ ములై యున్నాము గనుక మీరు అబద్ధ మాడుట మాని ప్రతివాడును తన పొరుగు వానితో సత్యమే మాటలాడవలెను.” (ఎఫెసీ 4:25). “ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి త
సహోదరునికివిరోధముగా మాటలా
తన సహోదరునికి తీర్పు తీర్చువా
ధర్మశాస్త్రమునకు వ్యతిరేకము
మాటలాడి ధర్మశాస్త్రమునకు తీర
తీర్చుచున్నాడు. నీవు ధర్మశాస్త్రమున
తీర్పు తీర్చినయెడల ధర్మశాస్త్రము
నెరవేర్చువాడవుకాక న్యాయము విధిం
వాడవైతివి. (యాకోబు 4:11
“ఒకరినొకరము వివాదమునకురేపకయ
ఒకరియందొకరము అసూయ పడకయ
వృధాగా అతిశయ పడకయు ఉందము
అని పౌలు గలతీయులకు 5:26
చెబుతున్నారు దైవజనుడైన మోషేకి
వ్యతిరేకముగా మాటలాడినపుడ
దేవునికోపము అహరోను, మిర్యాముల
రేగింది. మిర్యాముకు కుష్టవ్యాధి క
గింది దీనిని సంఖ్యా 12 అ॥లో చూ
గలం.ఒకే కుటుంబము యొక్క ఒ
శరీరముయొక్క సభ్యులంగా మనమ
ఒకరి భారములను మరొకరు భరించ
కోవాలి “ ఒకని భారము ఒకడు భరిం
యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగ
నెరవేర్చుడి” (గలతీ 6:2). ఒకరికొకర
దయగా ఉండి గౌరవించుకోవాలి
“సహోదర ప్రేమ విషయములో
ఒకనియందొకడు అనురాగము గలవారై
ఘనత విషయములో ఒకనినొకడు
గొప్పగా ఎంచుకొనుడి” (రోమా 12:10

లూకా 10:25-37). ఒకే కుటుంబము యొక్క ఒకే శరీరము యొక్క సభ్యులంగా ఒకరికొకరిని అప్పగించుకొని సహకరించుకోవాలి. "ప్రేమ కలిగిన వారై ఒకనికొకడు దాసులై యుండుడి" (గలతి 5:13) "క్రీస్తునందలి భయముతో ఒకనినొకడు లోబడియుండుడి"(ఎఫెసి 5:21). ఒకే కుటుంబముయొక్క ఒకే శరీరము యొక్క సభ్యులంగా ఒకనినొకరం సహించుకొనాలి, "దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయ ముతోను.... సాత్వీకముతోను నడుచుకొనాలని పౌలు ఎఫెసీ సంఘానికి వ్రాస్తున్నాడు. (ఎఫెసి 4:2). "ఒకనినొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి". (కొలస్సి 3:13). మత్తయి 6:14."క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము, మీరును ఒకరినొకరు క్షమించుడి" (ఎఫె 4:32). "మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించినయెడల మీరు ఒకని వలన ఒకడు బొత్తిగా నశించిపోదురు "... (గలతీ 5:15).ఒక కుటుంబము యొక్క సభ్యులంగా ఒకరినొకరం ఆదరించుకొని క్షేమాభివృద్ధి కలిగించుకోవాలి. "ఒకని నొకరు ఆదరించి ఒకనికొకడు క్షేమాభి వృద్ధి కలుగచేయుడి." (1 థెస్స 5:11). "కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము" (రోమా 14:19)."తన పొరుగువానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను" (రోమా 15:2). ఒక కుటుంబము య్యొ సభ్యులంగా పౌలు చెబుతున్నారు "ఒకనితోనొకడు సమాధానముగా ఉండుడి.... అందరియెడల దీర్ఘశాంతము గలవారై యుండుడి ... మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి". (1 థెస్స 5:13,15). సమాధానపరచువారు ధన్యులు, వారు దేవుని కుమారుల నబడుదురని ప్రభువు చెప్పారు. దేవుని ఒకే కుటుంబంలోని సభ్యులంగా ఒకరికొకరు గౌరవించుకొనాలి."వారి పనిని బట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెను "(1థెస్స 5:13) ప్రేమ విషయములో ఒకని యందొకడు అనురాగము గలవారై యుండాలి (రోమా 12:10). దేవుని కుటుంబంలోని సభ్యులంగా ఒకనినొకడు బుద్ధిచెప్పు కోవాలి (హెబ్రీ 3:15). "కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన వద్యములతోను ఒకని ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగామీ హృదయములలోదేవునిగూర్చి గానముచేయుచు,సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి

(కొల్స 3:16). "ఒకనినొకడు హెచ్చరించుచు ... ఆలోచిం త్తము." (హెబ్రీ 10:24,25) ప్రభువైన దేవుడు ప్రవక్త యెహెజ్కేలుతో "నరపుత్రుండా ఇశ్రాయేలీయులకు నేను నిన్ను కావలిగా నియమించియున్నాను.......... నిన్ను ఉత్తరవాదిగా ఎంచుదును". (యెహెజ్కేలు 3:17-21). ఒక కుటుంబం యొక్క సభ్యులంగా ఒకరికొరకు ఒకరు ప్రార్థించాలి. (1 థెస్స 5:25 లో మాకొరకు ప్రార్థన చేయుడి" అంటూ రాస్తున్నాను పౌలు. యాకోబు 5:16 ఒకని కొరకు ఒకరు ప్రార్థన చేయుడి మత్తయి 5:44 లో ప్రభువంటున్నారు "మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.. (ఫిలిప్పి 1:3-4,కోలస్సీ1:2),ప్రతి సమయమందును ప్రతి విధమైన ప్రార్థన విజ్ఞాపనలు చేయు చు.... మెలకువగా ఉండుడి (ఎఫెసి6:18-19) అని ఎఫెసీయులకు పౌలు రాస్తున్నాడు. ఒకే కుటుంబము యొక్క సభ్యులంగా ఒకరినొకరు వందనము చేసుకోవలెను, "పవిత్రమైన ముద్దు పెట్టుకొని ఒకనికి ఒకరు వందనములు చెప్పుకొనుడి" (2 కొరింథీ13:12). క్రీస్తుసంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి". (రోమా 16:15-16). కయీను "నేనునా తమ్మునికి కాపలాదారునా అని దేవుని అడిగాడు....మనము మన తోటి సోదరులకు కావలివారము, అవును కాపలివారమే.

– కబిత గూటం

## "ఇల్లంతా కడిగి పిల్లికి వదలినట్లు"

దేవుడు మానవుల్ని తన పోలిక తన స్వరూప మందు సృష్టించినాడు. అందు వల్లనే మానవునిలో నైతిక లక్షణాలు ఆయా సందర్భాల్లో స్పష్టంగా కన్పడుతుం టాయి. ప్రాణులన్నిం టిలోను మనషి మాత్రమే ఆరాధించేప్రాణీ. తనకంటే గొప్పవాన్ని గౌరవించడం అనేది మనిషికి సహజ గుణమై యుంటుంది. అయితే మనిషి ఆశాజీవి. అహం, అత్యాశలకు గురైపోయి దురాశకును పోయి, మానవునికై దేవుడు నియమించిన ఆజ్ఞలను అతిక్రమించి పాపమునకు గురి అగుచున్నాడు. (యాకోబు 1:15) ఇట్టి అవిధేయత, అక్రమముల వల్ల దైవోగ్రతకు పాత్రుడగుచున్నాడు. మానవ జీవిత విధానాన్ని

క్రమపర్చుటకును, సహకార, సహజీవన వికాసమునకును, దైవాశీర్వాదమునకు, పాత్రుడై పరలోక మందు నిత్యజీవమునకు వికాసమున కును, దైవాశీర్వాదమునకు, పాత్రుడై పరలోకమందు నిత్యజీవమునకు అర్హు డగుటకై దేవుడు మానవునికి. ఆజ్ఞలను వాగ్దానములను, నమ్ముటకై సత్యములను తన పరిశుద్ధగ్రంథమందు దయ చేసి నాడు. కాని మానవుడు తన అవిధేయత క్రమము చొప్పున దేవుని చట్టమునకు తన దైవ గొప్ప భావాలను చేర్చిగానీ, కలుపుటగానీ, తీసివేయుట మొదలగునవి జరిగించుచున్నాడు. దేవుని నియమమవే మానవ జాతి అంతటికిని అధికార పూరి తమై నిర్వహించబద్దులనుగా చేయు చున్నది. భక్తుడైన మోషే "ఇశ్రాయేలీ యులతో" మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన ఆజ్ఞలను మీ కాజ్ఞాపించు చున్నాను. వాటిని గైకొనుట యందు మీ కాజ్ఞాపించిన మాటతో దేనినీ కలుప కూడదు. (ద్వితీయోప 4:2). మహా జ్ఞాని సొలొమోను ఇట్టనెను "దేవుని మాటలతో ఏమియు చేర్చకుము ఆయన నిన్ను గద్దించునేమో అప్పుడు నీవు అబద్ధి కుడవగుదువు" (సామెత 30:6). మరీ స్పష్టంగా చెప్పాలంటే – "బైబిలు" గ్రంథ మందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్షమిచ్చునదేమనగా – ఎవడైననూ వీటితో మరేదైననూ కలిపిన యడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుల్లు దేవుడు వానికి కలుగజేయును ఎవడైననూ ఈ గ్రంథమందున్న వాక్యము ల్లో ఏదేని తీసీ వేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవ వృక్షము లోను. పరిశుద్ధ పట్టణములోను వానికీ పాలు పోకుండా చేయును." (ప్రకటన 18-19).నేడు భావప్రాప్తి, భావ సంతృప్తి భక్తి మార్గము అని భావించే అనేకులు, తమ సొంత భావనలు చేత దేవుని వాక్యమును విడుచుట చూడగా విడ్డూరం గానే తోచుచున్నది. " ఒకని ఎదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును. " మనము క్షేమమును పొందునట్లుగా దేవుడు మనకు తన గ్రంథమందు ఆజ్ఞాపించిన మార్గమందు మనం నడుచుకొనవలెనని దేవుని కోరిక (యిర్మీయా 7:23). దేవుని చిత్తాన్ని స్వీకరించుటలో గానీ, బోధించుటలో గాని, విద్య వైజ్ఞానికి పరమైన విషయ పరిజ్ఞానం ఎంతవున్నా , దేవుని వాక్యం స్థానంలో మన ఆలోచనలను కలపుట, నిలుపుట కడు శాపగ్రస్తమే సుమా ! అట్టివారు మానవులైనా దేవదూతలైనా శాపగ్రస్తులే – (గలతీ 1:8,9).

గనుక మానవ కల్పిత సిద్ధాంత ములు సేవాపరముగను, సంఘ పరము

గను రక్షణకు దూరంగా రద్ధాంత ములను పుట్టించును. ఇట్టి ప్రార్థన పదవుల, పెదవుల ప్రార్థన అనియూ, ఇట్టి ఆలాపన, ఆరాధన వ్యర్థమనియూ క్రొత్తనిబంధనలో యేసు ప్రభువే చెప్పుచున్నారు. (మత్త 15:7,9). దైవ సమ్మత విషయాల్లో మనుష్యుల, పెద్దల పారం పర్యాచారముల నుండి, మానవ కల్పిత సిద్ధాంతాల నుండి, ఉన్మాద సహిత ఉద్రేక భావ ప్రేరణలనుండి విముక్తి పొందాలి, (కొలస్స 2:8). అపవిత్రమైన వట్టి మాటలు – జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీత వాదములకు దూరంగా ఉండాలి." (తిమో 6:20). గనుక సత్యాన్వేషులారా దేవుని సంతోషపరుచుచున్నాము అనే నెపముతో, మనోల్లాసకరమైన గీత నృత్యాలు, స్వంత భావనలు దేవుని బోధకు చేర్చి ఉన్నాదివై వేవుని చెంత పొందబోవు దివ్య మహిమ కిరీటమునకు దూరము కాబోకు. అందూ చేతనే –" ఇల్లంతా కడిగి పిల్లికి వదిలినట్లు "ఎంతో భక్తి, విశ్వాసములు కలిగియుండియూ, ఉపవాస, ఉజ్జీవ కూడికల్లో పాలుపొందియూ, సత్యములనకు దూరంగా, ఆత్మను భారంగా చేసుకొనుట ఎంత ఘెరము !అజ్ఞాతికరము పాపము. పాపము మానవుని దేవున్నుండి దూరం చేస్తుంది.(1యోహాను 3:4). ప్రియచదువరి దేవుడు మమ్మల్ని ఎతో ప్రేమించుచున్నాడు. గాన మీ భక్తి విశ్వాసములు లేఖనములతో సరిపోల్చు తూ (అపొ.కా. 17:10). దేవుని చిత్తమునే నెరవేర్చిన యెడల దేవుని వాగ్దానమైన నిత్యజీవములను పొందగలరు.

ఇప్పటికైనా మించిందిలేదు. మేల్కొనండి. ప్రభు యేసు మాటలందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారు మనస్సు పొంది, పాపక్షమాపణ కొరకైన బాప్తిస్మము పొంది, దైవ సంకల్పమునకు బద్ధులై పరలోక దేవుని దయకు ప్రాప్తులు కావల్సినదిగా కోరుచున్నాము. ఇంకా సంశయములను కలిగి, నివృత్తి కోరుచున్నారా? మాతో కలిసి దైవవాక్యం పఠనం చేయరండి.

–అర్.సి. హెచ్, సద్గుణరావ్.

మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.

- ఎడిటర్

2011డిశంబరు 30వ తేదీ శుక్రవారం ఉప్పాడమండలం యు.కొత్తపల్లి గ్రామము లో జరిగిన సువార్త సభలో జాషువాగూటం గారు వాక్యపరిచర్యచేసిరి. అక్కడ సోదరులు యమ్.సూర్యరావు(సుధాకర్)గారు వాక్యపరిచర్య చేయుచున్నారు. ఆయన ఇంతకు ముందు నిజామాబాద్ పట్టణంలో ప్రభుత్వోగిగా యున్నపుడు జాషువాగారితో పరిచయము కలిగి యుండిరి. పదవీవిరమణ అనంతరం పిఠాపురంలో నివసిస్తు కొత్తపల్లిలోనే క్రీస్తుసంఘమును నాటిరి. మరియు యమ్.లక్ష్మి గారి సహాయసహాకారములతో కొత్తపల్లిలోనే క్రీస్తుసంఘ ఆలయమును నిర్మించిరి. లక్ష్మిగారు హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగములో యున్నారు. ఆ ఆలయమును జాషువాగారు రిబ్బను కత్తిరించి ప్రతిష్టచేసిరి. వందలాది ప్రజలు,ముఖ్యముగా హైందవులు హాజరై క్రీస్తుసువార్తను వినిరి. నూతన ఆలయమును గూర్చి ప్రభువునుస్తుతించిరి.

2011డిశంబరు 31వ తేదీ రాత్రి జరిగిన స్తుతికూటములలో అల్లవరం మండలం దేవుగుప్తం పెదఆంధ్రపేటలో ముగ్గురును,దేవగుప్తం(నల్లకుంట)లో నలుగురును క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిరి. ఈ రెండు చోట్లను,పరిసర ప్రాంతములలోను సోదరులు యన్.ఏలియా గారు, ఆయనకుమారుడు జగజీవన్‌రాజు గారు నిరంతరం శ్రమించుచున్నారు.

2012 జనువరి మొదటితేదీ ఆదివారంకాకినాడ సత్యవాణి-**క్రీస్తుసంఘములో** నలుగురు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిరి. నూతన సంవత్సరమును అవిష్కరిస్తు రీక్కిగూటం గారు గంభీర వాక్యపరి చర్యచేసిరి. అందరికీ ప్రేమవిందు ఏర్పాటు చేయబడెను.

**2012** క్రొత్తసంవత్సర కేలండర్లు **సత్యవాణి**లోలభ్యమగుచున్నవి. ఒక్కొక్కకాపీ25 రూ॥లుమరియు పోస్టేజీ10రూ॥లు అగును. వలయువారు**సత్యవాణి**కి వ్రాసి, డబ్బుపంపిపొందవచ్చును.

మా చిరునామా:

**సత్యవాణి** 7-9-35 సాంబమూర్తి వీధి, కాకినాడ- 533 004

Ph:0884 - 2363722

CMYK

## మీకొకగొప్పసదవకాశం

**సత్యవాణి** ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.


**Satya Vani**

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722



RNI Regd. No. 69973/98
Postal Regd. No AP/KD-02/2012-2014


TO

From:

**SATYA VAKKU**

P.O. Box 80, Kakinada - 533 001


Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004